


అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 252. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.25.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# నీటి వాటాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: గోదావరి, కృష్ణా నదీజలాల్లో రాష్ట్రవాటాల విషయంపై అసెంబ్లీలో చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎం, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు నీతి, నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే ఈ చర్చలో భాగస్వామి కావాలని సవాలు విసిరారు. 'ఆయనకు వీలైన రోజు అసెంబ్లీని సమావేశపర్చమని కోరుతూ స్పీకర్‌కు లేఖ రాయాలనీ, ఆ రోజు అన్ని ఆధారాలను సభ ముందు ఉంచి చర్చిస్తామన్నారు. బనకచర్లపై బీఆర్‌ఎస్ బండారాన్ని బయటపెడతామని చెప్పారు. ఒకరోజు గోదావరిపై, మరోరోజు కృష్ణా నదీ జలాల వాటాలపై చర్చిద్దామన్నారు. మంగళవారం నాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం సమీపంలోని రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "గోదావరి జలాల్లో తెలంగాణకు ద్రోహం చేసిందెవరు? కోట్లాది రూపాయలు దోచుకున్నదెవరు? 3 వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తున్నాయనీ, రాయలసీమకు తరలించుకోమని కేసీఆర్ చెప్పాకే, 2016లో ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. హంద్రీనీవాకు 400 టీఎంసీలు తరలించేందుకు 2016లో ప్రాజెక్ట్ రిపోర్ట్, జీవో, 2018లో వాప్కోస్ సంస్థ నియామకం జరిగాయని వివరించారు. కేసీఆర్ ఇచ్చిన బోడీ సలహాలు, దిక్కుమాలిన సూచనలతోనే రాష్ట్రానికి దరిద్రం దాపురించిందని ఘాటుగా విమర్శించారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం 800కు పైగా టీఎంసీలు తెలంగాణకు కేటాయిస్తే, 299 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన కేసీఆర్, వాటిని కూడా పూర్తిగా వాడుకోకుండా తెలంగాణ రైతాంగానికి శాశ్వతంగా మరణశాసనం రాశారని చెప్పారు. దీనికి సంబంధించిన సంతకాలు, ఆధారాలతో సహా అసెంబ్లీకి వస్తానన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పేంటో సభలో కేసీఆర్ నిరూపించాలని సవాలు విసిరారు. పదేండ్లలో ధనిక రాష్ట్రం దివాళా తీస్తే, కేసీఆర్ కుటుంబం ఏ విధంగా శ్రీమంతులయ్యారో చెప్పాలని నిలదీశారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో రూ.2 లక్షల కోట్లను కాంట్రాక్టర్లకు కట్టబెట్టి, ఉమ్మడి రాష్ట్రంలో మొదలెట్టిన ప్రాజెక్టులేవి పూర్తి చేయలేదని విమర్శించారు. కల్వకుర్తి, బీమా, నెట్టెంపాడు, సీతారామ, దేవాదుల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి తెలంగాణను ఎడారిగా మార్చారన్నారు. 18 నెలల




కాలంలో కాంగ్రెస్ పాలనలో రూ.ఒక లక్షా 4 వేల కోట్లు ఖర్చు చేసి వ్యవసాయాన్ని పండుగ చేశామన్నారు. రైతు భరోసా, ఉచిత విద్యుత్, స్ప్రింక్లర్లు, సోలార్ గిరి వికాసంలో పంపుసెట్లు, ధాన్యం కొనుగోళ్లు, సన్నాలకు బోనస్, రైతు రుణమాఫీ సహా అన్నీ అమలు చేశామన్నారు. అభివృద్ధిలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామనీ, వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఎలక్ట్రిక్ బస్సులు, పెట్రోల్ బంకులకు యాజమాన్య హక్కులు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు కుట్టడం, అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ, ఐకేపీ ద్వారా 8 వేల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, రూ.21 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు వంటి అనేక స్కీంలను అమల్లోకి తెచ్చామని వివరించారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుంటూ ప్రజలు చర్చలు జరపాలని పిలుపునిచ్చారు. రైతుభరోసా పంపిణీ పూర్తయ్యిందని 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. చంద్రబాబు కోసం తాను బనకచర్లకు గోదావరి నీళ్లను ఇస్తున్నట్టు విష ప్రచారం చేస్తున్నారనీ, ఉండాలనుకుంటే తాను అక్కడే ఉండేవాడినన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి అండగా ఉండాలనే కాంగ్రెస్‌లో చేరానని వివరణ ఇచ్చారు. సోనియాగాంధీ కాళ్లు మొక్కి, కడుపులో తలపెట్టి, నట్టేట ముంచిన చరిత్ర కేసీఆర్‌దని విమర్శించారు. కార్యక్రమంలో రాష్ట్రమంత్రులంతా పాల్గొన్నారు.

# తెలంగాణ విజన్ డాక్యుమెంట్ తీసుకొస్తా




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను తీసుకురాబోతున్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రానున్న రోజుల్లో కేంద్రం నుంచి అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని పార్టీ నేతలకు సూచించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలీ ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్టు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. కులగణన చేసి మోడీ ప్రభుత్వానికి కాంగ్రెస్ సవాల్ విసిరిందని చెప్పారు. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకొచ్చామన్నారు. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రియాశీలంగా పని చేయాలని సూచించారు. త్వరలో మార్కెట్, దేవాలయ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.

మహేశ్‌కుమార్‌గౌడ్ రాసిన పుస్తకం ఆవిష్కరణ

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ రాసిన వ్యాసాల సంకలన పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో 'విధ్వంసం నుంచి వికాసం వైపు' అనే పుస్తకాన్ని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ,

పొన్నం ప్రభాకర్, సీనియర్ నాయకులు వి.హనుమంతరావు, జే.గీతారెడ్డి ఆవిష్కరించారు. తాను రాసిన వ్యాసాలను పుస్తక రూపంలో తీసుకురావడం పట్ల మహహేశ్‌కుమార్‌గౌడ్‌ను వారు అభినందించారు.

# ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఏర్పాట్లు

బేగంపేట :అమృత్ తెలంగాణ: శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. బోనాల ఏర్పాట్లపై మంగళవారం జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధ్యక్షతన సమీక్షా సమావేశం చేపటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన శ్రీ ఉజ్జయిని మహంకాళి జాతర బోనాల ఉత్సవాలకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పని చేసి విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వం పక్షాన ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా స్థానికుల సహకారం లేకపోతే విజయవంతం కాదన్నారు. సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో జులై 13న అమ్మవారికి బోనాలు సమర్పణ, 14న రంగం(భవిష్యవాణి), అంబారిపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ఆ రెండ్రోజుల్లో సందర్శకులు లక్షల్లో తరలివస్తారని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా 13న దేవాలయంలో సందర్శకులకు అమ్మవారి దర్శనం కల్పించాలని దేవాలయ, పోలీస్ అధికారులకు సూచించారు.


గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులందరూ సేవాభావంతోపాటు బాధ్య తాయుతంగా పనిచేయాలని చెప్పారు. 14న అంబారీ ఊరేగింపులో తొక్కిసలాట జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బోనాల ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే నిధులు మంజూరు చేసిందని మంత్రి చెప్పారు. గోల్కొండ, బల్కంపేట ఎల్లమ్మ, శ్రీఉజ్జయిని మహంకాళి, లాల్ దర్వాజా బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్టు తెలిపారు నిరంతర విద్యుత్, తాగునీరు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, తాగు నీటి నిల్వల పరిశీలన, పారిశుధ్య పనులతోపాటు మొబైల్ టాయిలెట్స్, సీసీ కెమెరాల నిర్వహణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆలయ ఈవోతో పాటు సంబంధిత శాఖల అధికారులను మంత్రి ఆదేశించారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



మాట్లాడుతూ.. ఉజ్జయిని మహంకాళి బోనాలు అంటేనే తెలంగాణకు ప్రత్యేకమన్నారు. వివిధ శాఖల అధికారులు పోలీసు అధికారుల సర్వీసును ఈ జాతరలో ఉపయోగించుకోవాలన్నారు. విద్యుత్, రోడ్డు భవనాలు, దేవాదాయ, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండిఏ, పోలీస్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలతో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ సుచిత్ర శ్రీకాంత్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.వెంకట్రావు, అడిషనల్ సీపీ విక్రంసింగ్ మాన్, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు కోట నీలిమ, ఆలయ కమిటీ చైర్మెన్ ఎస్.కామేశ్వర్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, టెంపుల్ ఈవో మనోహర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఎస్‌సీ విద్యుత్‌శాఖ చక్రపాణి, ఈఈఆర్అండ్‌బీ మనోహర్, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ, మెడికల్ తదితర శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక ఇంటి కోసం 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందనీ,ఈ ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో లబ్దిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు దాదాపు మూడు లక్షల ఇండ్లు మంజూరు చేయగా, ఇందులో 2.37 లక్షల లబ్దిదారులకు మంజూరు పత్రాలను కూడా అందజేశామని తెలిపారు. 1.03 లక్షల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయనీ, వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500



చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా ఉందన్నారు. ఈ నెల 23 వరకు గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలో 88 నియోజకవర్గాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఇండ్లను మంజూరు చేయడం, గ్రౌండింగ్ చేయడంలో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగు పడాలని సూచించారు. తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న పనులపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.

# ఒలింపిక్స్‌లో పసిడికి రూ.6 కోట్లు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: పదేండ్లుగా తెలంగాణ క్రీడా రంగానికి పట్టిన గ్రహణం వీడింది!. క్రీడాకారులు, క్రీడాభిమానులు దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న కొత్త క్రీడా విధానానికి రాష్ట్ర మంత్రివర్గం సోమవారమే ఆమోద ముద్ర వేసిన సంగతి తెలిసిందే. ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో పసిడి పతకాలు సాధించిన క్రీడాకారులు ఇక నుంచి రూ.6 కోట్ల భారీ నగదు బహుమతి అందుకోనున్నారు. సీఎం కప్‌లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలను సైతం నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. తెలంగాణ స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన కీలక అంశాలు ఇవిగో..

భారీ నగదు ప్రోత్సాహకాలు

తెలంగాణ ప్రభుత్వం భారీ నగదు ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఎక్కడా లేని విధంగా ఒలింపిక్స్ పతక విజేతలతో సమానంగా పారాలింపిక్స్‌లో పతకాలు సాధించిన అథ్లెట్లను గౌరవించనుంది. నగదు బహుమతుల్లో తెలంగాణ ప్రభుత్వం సమానత్వం పాటించటం గొప్ప పరిణామం. ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో పసిడి పతకం సాధిస్తే రూ. 6 కోట్లు.. రజత పతకం సాధిస్తే రూ.4 కోట్లు, కాంస్య పతకం సాధిస్తే రూ.2.5 కోట్లు ప్రైజ్‌మనీ అందిస్తారు. కామన్‌వెల్త్/ పారా కామన్‌వెల్త్ క్రీడల్లో పసిడి, రజతం, కాంస్యానికి వరుసగా రూ.1.5 కోట్లు, రూ.75 లక్షలు, రూ.50 లక్షలు నగదు బహుమతి దక్కనుంది. యూత్ ఒలింపిక్స్‌లో పసిడికి రూ. 1 కోటి, సిల్వర్‌కు రూ.65 లక్షలు, బ్రాంజ్‌కు రూ.40 లక్షలు ఇస్తారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్, యూత్ ఒలింపిక్స్‌లో పోటీపడిన రాష్ట్ర క్రీడాకారులకు వరుసగా రూ.15 లక్షలు, రూ.7.5 లక్షలు, రూ.2.5 లక్షలు నజరానాగా అందిస్తారు. ఆసియా/పారా ఆసియా క్రీడల్లో బంగారు పతకం సాధించిన అథ్లెట్లకు రూ.3 కోట్లు, సిల్వర్‌కు రూ.1.5 కోట్లు, కాంస్యానికి రూ.75 లక్షలు నగదు బహమతి అందజేస్తారు. ప్రపంచకప్/ప్రపంచ చాంపియన్‌షిప్/ ప్రపంచ పారా గేమ్స్‌లో పసిడి, సిల్వర్, కాంస్య విజేతలకు వరుసగా రూ.1.5 కోట్లు, రూ.75 లక్షలు, రూ. 50 లక్షలు ప్రైజ్‌మనీ అందిస్తారు. ఈ స్థాయి పోటీల్లో ప్రాతినిథ్యం వహించిన అథ్లెట్లకు రూ.10 లక్షలు దక్కుతాయి. జాతీయ క్రీడలు, ఖేలో ఇండియా, దక్షిణాసియా క్రీడలు, ప్రపంచ విశ్వవిద్యాలయ గేమ్స్, బ్లైండ్ క్రికెట్ ప్రపంచకప్ పతక విజేతలకు సైతం కొత్త క్రీడా విధానంలో నగదు బహుమతులు ఖరారు చేశారు.




స్పోర్ట్స్ పాలసీలో ఖరారు చేసిన నగదు బహుమతుల కంటే అదనంగా ప్రైజ్‌మనీ సహా ఇండ్ల స్థలాలు, అకాడమీల ఏర్పాటుకు స్థలాలు ఇవ్వాలంటే అప్రూవల్ కమిటీ అన్ని అర్హతలను పరిశీలించి సిఫారసు చేస్తుంది. అప్రూవల్ కమిటీకి రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి చైర్మెన్‌గా వ్యవహరిస్తారు. శాట్జ్ చైర్మెన్, వీసీ ఎండీ, ఆర్థిక శాఖ ప్రతినిధి, క్రీడాశాఖ కార్యదర్శి, క్రీడా సంఘాల ప్రతినిధులు, ఒలింపిక్ సంఘం ప్రతినిధి, మేటి క్రీడాకారులతో కూడిన 12 మంది అప్రూవల్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. అప్రూవల్ కమిటీ కంటే ముందుగా అథ్లెట్ల అర్జీలను స్క్రూటినీ కమిటీ వడపోస్తుంది. ఈ కమిటీకి శాట్జ్ వీసీ, ఎండీ చైర్మెన్‌గా ఉంటారు. క్రీడాకారుల దరఖాస్తులను ఈ కమిటీ పరిశీలించి.. అప్రూవల్ కమిటీకి పంపిస్తుంది.

ప్రతి ఏడాది అవార్డులు!

తెలంగాణ ప్రభుత్వం కొత్త వార్షిక క్రీడా అవార్డులను ప్రదానం చేయనుంది. ఈ మేరకు కొత్త క్రీడా పాలసీలో అవార్డుల కార్యక్రమం పొందుపరిచారు. ప్రతి ఏడాది అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రాష్ట్ర క్రీడాకారులకు, కోచ్‌లు సహా ఉత్తమ క్రీడా పాత్రికేయుడికి సైతం పురస్కారం అందిస్తారు. స్పోర్ట్స్ పాలసీలో ఎనిమిది అవార్డు విభాగాలు పేర్కొన్నా.. మరిన్ని చేర్చే అవకాశం లేకపోలేదు. కొత్తగా రాష్ట్ర క్రీడా దినోత్సవం నిర్వహించి.. ఆ రోజు అథ్లెట్లకు నగదు బహుమతులు, వార్షిక అవార్డులు ప్రదానం చేస్తారు.

# 'స్థానికం' బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదే

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల బాధ్యత ఆయా జిల్లాల ఇన్‌చార్జి మంత్రులదేనని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాల్లో నామినేటెడ్ పదవులను వెంటనే భర్తీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంపై మంత్రులు దృష్టి సారించాలని సూచించారు. పార్టీ బలంగా ఉంటేనే తిరిగి అధికారంలోకి వస్తామని తెలిపారు. కష్టపడిన వారికి పదవులు తప్పకుండా వస్తాయనీ, పని చేయకుంటే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని చెప్పారు. త్వరలో రానున్న స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకుంటేనే పార్టీ బలోపేతమవు తుందని అన్నారు. పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారాయని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక కోసం పార్టీ అధిష్టానమే అభ్యర్థిని ప్రకటిస్తుందని తెలిపారు. 'ఎవరైనా తానే అభ్యర్థిని అనుకుంటే అది మీ ఇష్టమే' అని వ్యాఖ్యానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ, టీపీసీసీ సలహా కమిటీ సమావేశాల్లో సీఎం దిశానిర్దేశం చేశారు. ఆ తర్వాత టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన నూతన కార్యవర్గ సమావేశంలో సీఎం మాట్లాడారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో ఆలస్యం చేయెద్దనీ, వెంటనే జిల్లాల్లో పదవులు భర్తీ చేయాలని మంత్రులను కోరారు. నిధుల బాధ్యతలు కూడా మంత్రుల దగ్గరే ఉన్నట్టు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇన్‌చార్జి మంత్రులు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలపై ఇన్‌చార్జి మంత్రులు




సరిగ్గా దృష్టి పెట్టడం లేదని అన్నారు. ఇక నుంచి జిల్లాలపై ఫోకస్ ఉండాలని సూచించారు. పీసీసీ కార్యవర్గంలో ఉన్న వారిని రెండు గ్రూపులుగా విభజించి జాబితా సిద్ధం చేయాలని ఆదేశించారు. ముందు అందరికీ పని అప్పగించాలనీ, దీని ఆధారంగా పని చేసే వాళ్లను ఒక జాబితాలో పని చేయని వాళ్లని మరో జాబితాలో చేర్చాలని సూచించారు. పని చేస్తే ప్రమోషన్..లేదంటే డిమోషన్ ఉంటుందని గుర్తు చేశారు.

రైతు సంక్షేమమే లక్ష్యం : తమ ప్రభుత్వ పరిపాలనలో రైతులకు రూ. లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం గుర్తు చేశారు. కులగణన చేసి మోడీకి సవాల్ విసిరామనీ, కేంద్రం మెడలు వంచి కులగణనకు ఓకే చెప్పించామని తెలిపారు. కష్టపడ్డ నేతలకు పార్టీ పదవులు ఇస్తున్నదనటానికి మహేష్ కుమార్ గౌడ్ నిదర్శనమని అన్నారు. పార్టీని భుజాన మోసిన వారికే ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలనీ, పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చే బాధ్యత నూతన కార్యవర్గ సభ్యులు తీసుకోవాలని సూచించారు.

# బ్రాండెడ్ రైస్ పేరుతో ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని అమ్ముతున్న ఘరానా మోసగాళ్లు అరెస్ట్.

**జైశ్రీరామ్ మరియు ఇతర బ్రాండ్ల పేరు గల బ్యాగులలో పిడిఎస్ రైస్ నింపి, ప్రజలకు అధిక ధరలకు అమ్ముతున్న మోసగాళ్లు.**
**ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 79 క్వింటాళ్ల 30 కిలోల రాయితీ బియ్యం స్వాధీనం.**
**నూతన పద్ధతులతో ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నేరగాళ్లు.**
**ముగ్గురిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు, ఇద్దరి అరెస్ట్.**
**పిడిఎస్ రైస్ అమ్మే నేరస్తులపై సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయబడతాయని హెచ్చరిక.**
**పిడిఎస్ రైస్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఐపీఎస్.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ప్రభుత్వం ప్రజలకు సన్నబియ్యాన్ని అందిస్తున్న సమయంలో అక్రమార్కులు తమదైన శైలిలో ప్రజలను మోసం చేస్తూ వివిధ అక్రమాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు ఇరువురు వ్యాపారులు రాయితీ బియ్యాన్ని పలు బ్రాండెడ్ బియ్యం సంచులలో నింపి ప్రజలకు అధిక డబ్బుకు విక్రయిస్తూ మోసం చేస్తున్న సంఘటనలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారికి విశ్వసనీయ సమాచారం రాగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి తనిఖీ చేయగా శివాజీ చౌక్ నందు ఇద్దరి వ్యాపారుల దుకాణాలలో, దాదాపు 80 క్వింటాళ్ల రాయితీ బియ్యాన్ని ప్రజలకు దుకాణాలలో అమ్ముతున్నటువంటి బియ్యాన్ని జిల్లా పోలీసులు స్వాధీనం చేసుకొని ఇద్దరిపై ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రాయితీ బియ్యం దాదాపు 326 బ్యాగుల్లో 79.30 క్వింటల్లా బియ్యం ఉంది.

నిందితుల వివరాలు

1) గూగుల్వర్ రాజేశ్వర్ s/o గణపతి, రజిత కిరాణా, శివాజీ చౌక్.
2) షేక్ అయూబ్ s/o షేక్ ఖాసిం, ఆంధ్ర కిరాణా, శివాజీ చౌక్.
3) షేక్ అస్లాం(పరారీ) , చిలుకూరి లక్ష్మీ నగర్, అదిలాబాద్.

ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రతి ఒకరిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాయితీ బియ్యాన్ని అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ రాయితీ బియ్యం మార్కెట్లో చలామణి లో ఉన్న మంచి బ్రాండ్ల జైశ్రీరామ్, గోల్డెన్ సైకిల్ బ్రాండ్, సూర్య తేజ, మధురం, దీపం, గీతాంజలి, వైట్ ప్లాటినం, శ్రీ దత్త అనే పేర్లతో బ్యాగులను సృష్టించి అందులో పిడిఎస్ రైసు నింపి, మిషన్ తో సీల్ వేసి, అధిక ధరలకు విక్రయిస్తూ, ప్రజలను బురిడీ కొట్టిస్తున్న నేరగాళ్లు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పిఎల్ జీవన్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, ఎస్సై అశోక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు దళారులతో సంబంధం లేకుండా వ్యవసాయ రుణాలు అందించాలి..

**బ్యాంకు మేనేజర్ను కోరిన SJWHRC ప్రతినిధులు......:-**
**సానుకూలంగా స్పందించిన UBI భైంసా మేనేజర్ మోరే అర్పిత్**



భైంసా బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ కు వినతి పత్రం అందజేస్తున్న డాక్టర్ సఫా పండరి, బృందం

నిర్మల్ జిల్లా భైంసా జూన్ 24 అమృత్ తెలంగాణ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భైంసా బ్రాంచ్ మేనేజర్ మోరే అర్పిత్ కు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్""""తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం విభాగం చైర్మన్""""డాక్టర్ సాప పండరి """"దళారులతో సంబంధం లేకుండా-వ్యవసాయదారులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని కోరగా, సానుకూలంగా స్పందించిన మేనేజర్ మోరే అర్పిత్ తప్పకుండా థర్డ్ పార్టీతో సంబంధం లేకుండా రైతులకు రుణాలు మంజూరు చేస్తున్నామని,చేస్తామని, రైతుల పురోగతియే మా లక్ష్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది కె. విట్టల్, SJWHRC భైంసా మండలం డైరెక్టర్ అడెల్లి సాయికిరణ్, కొత్తూరువార్ శంకర్ పలువురు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.

**చెట్లు ప్రాణవాయువు అందజేస్తాయి.**
**వారం రోజులపాటు డ్రగ్ నిర్మూలనక ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ.**
**సిబ్బందితో కలిసి హెడ్క్వార్టర్స్ నందు మొక్కలు నాటి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు.**
**పర్యావరణ అనుకూలతకు చెట్లు నాటి - మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచన.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : వారం రోజుల పాటు జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటి డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా నందు గంజాయి మరియు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని సిబ్బందికి తెలియజేశారు. ఈరోజు హెడ్ క్వార్టర్స్ నందు 100 మొక్కలు నాటి డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలని సిబ్బందికి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆదిలాబాద్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా రూపుమాపే దిశగా పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రజలు గంజాయి మరియు డ్రగ్స్ పై ఎలాంటి సమాచారం అయినా డయల్ హండ్రెడ్ లేదా పోలీసు సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వేషన్ ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మకు న్యాయం జరిగేది ఎప్పుడు.. అధికారుల చుట్టు ప్రాధక్షానలు చేసీన పాటించుకోరా....

**ఒక మహిళ ఆవేదనతో న్యాయమా నీవెక్కడ అంటూ రోధిస్తుంది**

నిర్మల్ / జూన్ 24 ( అమృత్ తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి. గత రెండు సంవత్సరాల నుండి మాకు న్యాయం చేయండి అని అధికారుల చుట్టూ ఎంత తిరిగినా పట్టించుకోవడం లేదంటూ బాధితురాలు జే ఉషారాణి తెలిపారు. వివరాలలోకి వెళ్తే , ఏ. జ్యోతి డి/o. మరణించిన ఏ. పోశెట్టి (భార్య: ఓ. ఎన్. కిషన్) ని ఓ.ఎస్.గా నిర్మల్ లోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో కృపానుసారంగా ఉద్యోగంలో నియమించడం అక్రమమని, ఆమె ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తుండగా ఈ నియామాన్ని రద్దు చేయమని కోరడమైనది. కానీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆదిలాబాద్ ప్రకటన: నం. ఏ ఫోర్/486/2007-31, తేది: 18/08/2009. ముఖ్య కార్యదర్శి, నీటిపారుదల మరియు సీఏడీ శాఖ, తెలంగాణ ప్రభుత్వానికి పంపిన నా విజ్ఞప్తి, తేది: 30/05/2025. అంతేకాకుండా జి.ఓ.ఎం.ఎస్. నం. 349, తేది: 12/06/1986. తెలియజేయడం జరిగింది.సంబంధిత అభ్యర్థి శ్రీమతి ఏ. జ్యోతిని కంపాసియో నెట్ గ్రౌండ్స్ మీద ఉద్యోగంలో నియమించడంలో జరిగిన తప్పులు మరియు అక్రమ ధ్రువీకరణ పత్రాలను మీకు తెలియజేయడమైనది. వివరాలు ఇలా ఉన్నాయి:అభ్యర్థి దరఖాస్తు తేదీ 29/05/2009 కాగా, ఈ ఈ, ఎస్ ఈ, జి వి సి, సర్కిల్ -I కి పంపిన లేఖ 04/05/2009న పంపబడింది.మరణించిన వారి మరణతేదీ 23/02/2009 కాగా, దరఖాస్తు కలెక్టర్ కార్యాలయం నుండి పంపిన తేదీ 04/01/2009. మరణ సర్టిఫికేట్ తేది: 03/03/2009, కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ అదే తేదీన వీఆర్వో , సోన్ ద్వారా జారీ చేయబడినది, కాని తహసీల్దార్ నిర్మల్ ద్వారా కాకుండా. తహసీల్దార్ బాల్కొండ జారీచేసిన కమ్యూనిటీ, నివాస, జన్మ తేదీకి సంబంధించిన సర్టిఫికెట్లు నిర్మల్ నియామకానికి వర్తించవు. అని తెలపడం జరిగింది. అయిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఎలాంటి చర్యలు తీసుకోలేరు.ఉద్యోగానికి దరఖాస్తు తేదీ 04/05/2009. అయితే అవసరమైన సర్టిఫికెట్ల తేదీలు ఇలా ఉన్నాయి:ఎలాంటి ఆస్తి లేని సర్టిఫికెట్: తహసీల్దార్ నిర్మల్ నుండి 23/05/2009 నిరుద్యోగ సర్టిఫికెట్: తహసీల్దార్ నిర్మల్ నుండి 12/05/2009 జీత సమాచారం: 20/05/2009, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్, బెల్లంపల్లి నుండి నివాస సర్టిఫికెట్: 20/05/2009 ఆదాయం లేని సభ్యుల సర్టిఫికెట్: 02/07/2009 పైన పేర్కొన్న సర్టిఫికెట్ల తేదీలు దరఖాస్తు తేదీకి ముందే ఉన్నందున అవి తప్పులుగా, నిరాధారంగా భావించబడుతున్నాయి. అని తెలపడం జరిగింది.జి.ఓ. నం. 349 ప్రకారం, కేవలం పెళ్లి కాని కుమార్తె మాత్రమే కంపాసియోనేట్ గ్రౌండ్స్ మీద ఉద్యోగానికి అర్హులు. కానీ నియమించబడిన కుమార్తె 02/02/2006 న వివాహం చేసుకుంది. ఇది జి.ఓ.కి వ్యతిరేకంగా ఉంది.అందువల్ల, మీరు సంబంధిత అధికారులను ఈ అక్రమ నియామకాన్ని పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆజ్ఞాపించాలని అభ్యర్థించుచున్నాను. మీ దయకు నేను కృతజ్ఞు రాలిగా ఉంటాను.



ఆర్డీవో కార్యాలయం ముందు మహిళ తన ఆవేదనను తెలుపుతున్న దృశ్యం


# రైతుల పంట పెట్టుబడికి వెన్నుదన్నుగా రైతు భరోసా నిధులు: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం ప్రాంగణంలో జరిగిన రైతుభరోసా సంబరాల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో మాట్లాడారు. హైదరాబాదులోని రైతునేస్తం వేదిక నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రితో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర మంత్రులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మల్ గ్రామీణ మండలంలోని న్యూ పోచంపాడ్ గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులతో కలిసి వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకం ద్వారా విత్తనాలు, ఎరువులు, యాంత్రికరణ పనుల కోసం అవసరమైన పెట్టుబడి సహాయం అంది రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని 1లక్ష 85 వేల 116 మంది రైతుల ఖాతాల్లో 260కోట్ల 80లక్షల నిధులు జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి రమణ, తహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# భవిష్యత్ పౌరులు మత్తుకు బలి కాకూడదు

**దుర అలావాట్లకు దూరంగా ఉండాలి....యువతలో చైతన్యం అవసరం పట్టణ సీఐ జీ గోపినాథ్**




మత్తు పదార్థాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న సీఐ గోపీనాథ్,

నిర్మల్ జిల్లా భైంసా, జూన్ 24:అమృత్ తెలంగాణ భైంసా మత్తు పదార్థాల వల్ల మన జీవితాలు నాశనమవుతాయని, విద్యార్థులు అలాంటి వినాశనకారక అలవాట్లకు దూరంగా ఉండాలని భైంసా టౌన్ సీఐ గోపినాథ్ గారు పిలుపునిచ్చారు. మంగళవారం భైంసా మండల కేంద్రంలో ఉన్న రెయిన్బో జూనియర్ కళాశాలలో మాదకద్రవ్య వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు మరియు పెన్నులు అందజేశారు. సీఐ గోపినాథ్ మాట్లాడుతూ, “మత్తు పదార్థాలు యువత జీవితాలను చిత్తుచేస్తాయి. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఈ విషయంపై స్పష్టత పొందాలి. మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్ వాడేకార్ లక్ష్మణ్ గారు, ఆనంధిత ఫౌండేషన్ చైర్మన్ హాజరై విద్యార్థులకు మాతృత్వంతో కూడిన మార్గదర్శకాన్ని అందించారు. యువతలో నైపుణ్యాలను, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడానికి అలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.అలాగే భైంసా టౌన్ ఎస్ఐ గౌస్ గారు కూడా కార్యక్రమంలో పాల్గొని, మత్తు పదార్థాల చట్టపరమైన దుష్ఫలితాల గురించి వివరించారు. సమాజాన్ని మత్తు పదార్థాల బానిసత్వం నుంచి విముక్తి చేసేందుకు విద్యా సంస్థలు, పోలీస్ శాఖలు, సొసైటీకి సంబంధించిన సంస్థలు కలసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పలు వక్తలు స్పష్టం చేశారు.




# భూభారతిలోని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

జుక్కల్ :అమృత్ తెలంగాణ: మండలంలోని భూపతి సర్వేలు నిర్వహించిన సదస్సులో వచ్చిన 364 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి వాటి సమస్యలు పరిష్కరించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం జుక్కల్ మండలం తాసిల్దార్ కార్యాలయానికి ఆకస్మికంగా వచ్చిన సబ్ కలెక్టర్ మండలంలో నెలకొన్న పలు రెవెన్యూ, భూ సమస్యల గురించి తాసిల్దార్ హేమలతతో చర్చించారు. ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో నిర్వహించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో భూ సమస్యలు అత్యధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా రెవెన్యూ శాఖ కృషి చేయాలని తెలిపారు.రెవెన్యూ సదస్సులో మొదటగా పట్టా పాస్ పుస్తకంలో దొర్లిన తప్పులు వాటికి సంబంధించిన దరఖాస్తులను సరిచేయాలని అట్టి పనిని తొందరగా వెన్ వెంటనే ప్రారంభించాలని తాసిల్దార్ కు సూచించారు. రెండవ దశలో భూముల వివాదాలు సంబంధించిన సర్వేలు వంటి వాటిని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవమైన లబ్ధిదారుల ఎవరున్నారో సర్వే చేసి గుర్తించి, క్షేత్రస్థాయి పరిశీలన చేసి నిజమైన దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని, తప్పుడు సమాచారంతో దరఖాస్తులు పెట్టిన వాటిని పక్కన పెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తో పాటు ఆర్ఐ రామ్ పటేల్, జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ రాము, కంప్యూటర్ ఆపరేటర్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేగం పెంచాలని, వనమహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.






సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : మంగళవారం హైదరాబాద్ డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సమక్షంలో జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వనమహోత్సవ కార్యక్రమంలో లక్ష్యంగా తీసుకున్న మొక్కల నాటింపునకు సిద్ధంగా ఉండాలని, భూభారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని, టిబి నిర్మూలనకు టిబి ముక్త భారత్ లక్ష్యం సాధించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 69.55 లక్షల మొక్కల నాటే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించామని, గ్రామాల్లో ఖాళీ ప్రదేశాల్లో గుంతలు తవ్వించి మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలని సూచించారు. 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. వానాకాలం దృష్ట్యా ఎరువుల కొరత లేకుండా మండల స్థాయిలో నిల్వలపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ పూర్తయిన వెంటనే గ్రౌండింగ్ చేసి, యాప్‌లో నమోదు చేయాలని అధికారులను సూచించారు. వర్షాకాల వ్యాధుల నివారణకు వైద్య బృందాలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్, గంభూషియా చేపల వాడకం, ఫ్రైడే డ్రైడే వంటి చర్యలు నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఆసుపత్రుల్లో అవసరమైన మందులు, పరీక్షా కిట్లు సిద్ధంగా ఉంచాలని, అధిక డెంగ్యూ కేసులు వచ్చిన ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. భూభారతి రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించామని, మిగిలిన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి అవసరమైన నోటీసులు సిద్ధం చేయాలని సూచించారు. సి ఎం ఆర్ రైస్ వేగవంతంగా పూర్తి చేసేలా తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీఓ శ్రీనివాస్, ఇన్‌చార్జ్ డీఆర్‌డీవో నాగవర్ధన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజేందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అదిలాబాద్ జిల్లాలో మొక్కలు నాటిన కలెక్టర్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ - నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ఫ్రీడం పార్క్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ శ్రీ రాజర్షి షా గారు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో DFO గారు, అదనపు కలెక్టర్, సబ్ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, ZP CEO, DRDA PD, DMHO, DWO, TB అధికారి తదితర జిల్లా అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "యువత మాదక పదార్థాలకు బానిసలుగా మారకూడదు. ఇది వారి భవిష్యత్తును నాశనం చేస్తుంది. డ్రగ్స్ అనే మహమ్మారిని సమాజం నుండి నిర్మూలించాలి," అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన పెంచడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడం ద్వారా సందేశాత్మకంగా చైతన్యం కల్పించారుజిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

## ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందేల తన వంతు కృషి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ : ఆదిలాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి చెందిన 38 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరైలబ్దిదారులకు చెక్కులనుఅందిస్తువివరాలను తెలుసుకున్నారు.ప్రభుత్వాలు ఎవైన పేదల సంక్షేమమం కోసమే పని చేస్తాయన్నారు.ప్రభుత్వ పథకాలను పొందడానికి దళారులను నమ్మవద్దనిసూచించారు.కార్యక్రమంలో అధికారులు బిజెపి నాయకులు దయాకర్ సంతోష్ మయూర్ చంద్ర సత్యానంద్ వెంకన్న ముకుంద . తదితరులున్నారు

## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ప్రభుత్వ కొలాం ఆశ్రమ ఉన్నత పాఠశాల, జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరీ సందర్శన..

### 2 నుండి5 కోట్ల నిధులు వెచ్చించాలని,అరకొర సౌకర్యాలతో పాఠశాల...





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ : ఆధునికత కనుగుణంగా పాఠశాలల్లో హాస్టల్లో అభివృద్ధి జరగడంలేదని, ప్రభుత్వం , జిల్లా కలెక్టర్ ఐటిడిఎపిఓ దృష్టి సారించాలని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కొలాం ఆశ్రమ ఉన్నత పాఠశాల, జిల్లా కేంద్ర గ్రంథాలయాలను 1 లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రలో భాగంగా సందర్శించారు. కోలాం పాఠశాలలోని పరిస్థితులను ఏర్పాట్లను, విద్యార్థుల భోజనమును డైనింగ్ హాల్, విద్యార్థులు పడుకునే హాలును కిచెన్ గదిని సందర్శించారు. ఉన్నత విద్యకు ఆదివాసి గిరిజన పిల్లలకు కళాశాలలను ఏర్పాటు చేయాలని, యూనివర్సిటీ లాంటి యూనివర్సిటీ యూనివర్సిటీ లాంటివి జిల్లాలో ఏర్పాటు చేయడం విద్యార్థుల ఉన్నతికి దోహద పడుతుందని అన్నారు. ఉపాధ్యాయులతో విద్యార్థులంతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఐటీడీఏ పీవో పాఠశాలలో డిజిటల్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.? 2 నుంచి 5 కోట్ల నిధులతో పాఠశాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అరకుర సౌకర్యాలతో హాస్టల్ ఉందని పేర్కొన్నారు.తండ్రి లేని విద్యార్థి భీంరావ్ ను ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మా విద్యార్థి బాగోగులు చూసుకునేందుకు ముందుకు వచ్చారు.. జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు పాఠకులకు వాళ్ళ డిమాండ్ పుస్తకాలను తెప్పించాలని కోరారు. గ్రంథాలయంలో అన్ని రకాల కాంపిటేషన్ పుస్తకాలను అందుబాటులో ఉంచాలని, సెంట్రల్ రైల్వే ఉద్యోగాలకు సంబంధించిన పుస్తకాలు లేవనీ, ప్రధానంగా జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ పుస్తకాలు లేకపోవడం విడ్డూరమని అన్నారు. వెంటనే పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. నిర్మాణంలో ఆగిపోయిన మహిళల స్టడీ హాల్ ని అధికారులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గ్రంథాలయంలో సిబ్బంది కొరతను తీర్చాలన్నారు.. జిల్లా కలెక్టర్ వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు, ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ మహరాజ్, జిల్లా ఉపాధ్యక్షురాలు దర్శనాల సుష్మ, నాయకులు రామచందర్, సురేష్, శ్రీవాణి, సవిత, రాకేష్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## పూజలో పాల్గొన్న ఎల్టి మహేందర్ రెడ్డి దంపతులు



పూజలో పాల్గొన్న మహేందర్ రెడ్డి దంపతులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ :మాసశివరాత్రి సందర్భంగా బొజ్జవార్ ఆలయంలో ప్రవీణ్ శర్మ అద్వర్యం లో బ్రాహ్మణాల చే రుద్రాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, శంకర్ రెడ్డి, దేశ్‌పాండే,శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి ,పుష్ప, మనస్వి రెడ్డి రుద్రాభిషేకం లో తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రైతులతో రైతు భరోసా సంబరాలు కార్యక్రమం కావున పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, రైతులు,రైతు సంఘ నాయకులు,మిత్రులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము



నగేష్ రెడ్డి ఏవో అదిలాబాద్ గ్రామీణం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మంగళవారం రోజు సాయంత్రం 3.00గంటలకు ఆదిలాబాద్ రూరల్ మండలంలోనిచాంద ,యాపల్ గూడ, ankoli రైతువేదికలలోవీడియో కాన్ఫరెన్స్ ద్వారా మన ముఖ్యమంత్రి రైతులతో రైతు భరోసా సంబరాలు కార్యక్రమం ఉంటుంది కావున పెద్ద ఎత్తున ప్రజా ప్రతినిధులు, రైతులు,రైతు సంఘ నాయకులు,మిత్రులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము వ్యవసాయ శాఖ మండల అధికారి నగేష్ రెడ్డి తెలిపారు

## ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోండి



నసురుల్లాబాద్ : అమృత్ తెలంగాణ: నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పడిన తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా ఓపెన్ ఎస్ఎస్‌సి, ఇంటర్ కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వ ఆదేశాలు విడుదల చేయడం హర్షణీయం అని మండల విద్యాధికారి చందర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చందర్ మాట్లాడుతూ .. నసురుల్లాబాద్ మండల పరిధిలో గల యువతి, యువకులు బాన్సువాడ పట్టణంకు వెళ్లి ఓపెన్ స్కూల్ ,ఇంటర్ కేంద్రాలకు వెళుతున్నారని, మారుమూల గ్రామాల నుంచి బాన్సువాడ కు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రభుత్వం మండలంకు ఓపెన్ స్కూల్, ఇంటర్ కేంద్రంను మంజూరు చేసిందన్నారు.

ప్రభుత్వ ఓపెన్ స్కూల్ నోటిఫికేషన్ విడుదల కాగానే నూతనంగా ఏర్పాటు చేసిన నసురుల్లాబాద్ కేంద్రంలో దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. నూతనగా ఏర్పాటు అయిన ఓపెన్ స్కూల్, ఇంటర్ కేంద్రాలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడ్మీషన్ పొందాలనుకునే వారు ఏ తరగతిదైనా ఒరిజినల్ టిసీ, పుట్టిన తేది పత్రాలు రెండు జిరాక్స్ జతలతో పాటు కులదృవీకరణ, ఆధార్ కార్డు రెండు జతల జిరాక్స్‌లు, రెండు ఫోటోలు తీసుకుని ధర్మారావుపేట్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అడ్మీషన్ పొందాలని కోరారు. ఓపెన్ ఇంటర్ లో చేరే వారు ఎస్ఎస్సీ మెమో, కుల దృవీకరణ, ఆధార్ రెండు జతల జిరాక్స్‌ల తోపాటు రెండు ఫోటోలు ఇవ్వాలని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామ సంఘాలకు ఒకరోజు శిక్షణ



రామారెడ్డి :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో మంగళవారం నూతనంగా ఎన్నుకోబడ్డ మహిళా సంఘం లీడర్లకు ఐకెపి ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా లీడర్లకు సంఘం బలోపేతం, బ్యాంకు రుణాలు పొందడం, శ్రీనిధి, గ్రామ సంఘంలో రుణాలు తీసుకోవడం, తిరిగి అప్పు చెల్లించడం, సంఘంలో లేని మహిళలను సంఘంలో చేర్పించడం, పంచ సూత్రాలు పాటించాలని అనుసూచనలు చేశారు.

కార్యక్రమంలో సి ఆర్ పి లు, ఏపీఎం, సీసీలు, వివో లు, ఓ బి ఎస్ లు, శిక్షణకు హాజరయ్యారు.

# రైల్ రోకోకు లెఫ్ట్ పార్టీల మద్దతు కోరిన ఎమ్మెల్సీ కవిత



కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ జూలై 17న నిర్వహించనున్న రైల్ రోకోకు మద్దతునివ్వాలని వామపక్ష పార్టీలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యాలయంలో ఎంబీ భవన్ లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, అడిక్ మెట్ లోని న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యాలయం మార్క్స్ భవన్ లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వర రావు, జేవీ చలపతి రావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కె. గోవర్ధన్ తో ఎమ్మెల్సీ కవిత వేర్వేరుగా భేటీ అయ్యారు.

బీసీ రిజర్వేషన్ల పెంపు, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తెలంగాణ జాగృతి, యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏడాదిగా అనేక ప్రజాస్వామిక ఉద్యమాలు నిర్వహించామన్నారు. తమతో పాటు బీసీ సంఘాలు చేసిన ఆందోళనలకు దిగివచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఒక బిల్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పెంపునకు మరో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింపజేసిందన్నారు. ఈ బిల్లును కేంద్రానికి పంపి మూడు నెలలవుతున్నా అమలు చేయడానికి కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి ఒత్తిడి చేయడం లేదన్నారు. అందుకే జూలై 17న రైల్ రోకోకు పిలుపునిచ్చామని.. ఈ ఆందోళనకు మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు కోసం తాము రెండేళ్లుగా ఉద్యమిస్తున్నామని అన్నారు. తమ ఉద్యమాలకు తలొగ్గి అసెంబ్లీ, కౌన్సిల్ లో బిల్లులు ఆమోదించినా వాటికి చట్టబద్ధత కల్పించడానికి ఏమాత్రం ప్రయత్నించడం లేదన్నారు. ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేయడంలో హాఫ్ సెంచరీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోడీతో ఒక్కసారి కూడా బీసీ బిల్లుల ఆమోదం కోసం ఒత్తిడి తేలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. కేంద్రం బీసీ బిల్లు కు ఆమోదముద్ర వేయాలంటే ఉద్యమబాట ఒక్కటే మార్గమన్నారు. అందుకే రైల్ రోకోకు పిలుపునిచ్చామని తెలిపారు. తమతో కలిసి వచ్చే భావసారూప్యత ఉన్న పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి రైల్ రోకో నిర్వహిస్తామన్నారు. బీసీ బిల్లు ఆమోదానికి ఎంత ఆలస్యమైతే బీసీలకు అంత అన్యాయం జరుగుతుందన్నారు.

కాంగ్రెస్ తల్లి విగ్రహాలను గాంధీ భవన్ కు పంపిస్తాం

అధికారంలో ఉన్నామని ప్రభుత్వం జిల్లా కలెక్టరేట్లలో కాంగ్రెస్ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తుందని.. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విగ్రహాలను గౌరవ మర్యాదలతో గాంధీ భవన్ కు పంపిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమ ప్రతీకగా ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చేయడం సరికాదని.. అది కాంగ్రెస్ తల్లి అని తాము మొదటి నుంచి చెప్తున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వం మార్చుతోన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు ప్రజామోదం లేదన్నారు.

బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాల్సిన బాధ్యత సీఎం రేవంత్ రెడ్డిపైనే ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి అన్నారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న ఉద్యమాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయమైన డిమాండ్ అన్నారు. సామాజిక న్యాయం కోసం కవిత చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రిజర్వేషన్లను పెంచి అసమానతలను తొలగించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. బీజేపీ ఎప్పటికీ సామాజిక న్యాయానికి వ్యతిరేకంగానే ఉంటుందన్నారు. మొన్నటి వరకు కులగణనను కూడా బీజేపీ వ్యతిరేకించిందని, ప్రజా ఉద్యమాలకు తలొగ్గి కులగణన చేయడానికి ముందుకొచ్చిందన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం రాష్ట్రం నుంచి కేంద్రంలో ఉన్న ఇద్దరు మంత్రులు, బీజేపీ ఎంపీలు ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రంపై ఒత్తిడి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర బీజేపీ నాయకులపై ఉందన్నారు. కేంద్రానికి వినతిపత్రాలు ఇవ్వడానికే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం కావొద్దని.. అన్నిపార్టీలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు.

ఆరోపణలు కాదు.. రిజర్వేషన్ల పెంపు బాధ్యత తీసుకోండి : బొల్ల శివశంకర్

బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం చిత్తశుద్ధితో ఉద్యమిస్తూన్న ఎమ్మెల్స కల్వకుంట్ల కవితపై ఆరోపణలు చేయడం కాదు .. పెంచిన రిజర్వేషన్లు అమలు చేయడానికి బాధ్యత తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కు యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్ సూచించారు. రాజకీయ విమర్శలతో పబ్బం గడపాలనే ప్రయత్నాలతో బీసీలకు ఒరిగేదేమి లేదన్నారు. పదవి కాపాడుకునేందుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి, యూపీఎఫ్, సీపీఐ(ఎం), న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు డ్రగ్స్ ను కఠినంగా నియంత్రించాలి




కంఠేశ్వర్ :అమృత్ తెలంగాణ: నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పరిధిలోని నేరాల నియంత్రణ కొరకు సంబంధిత నిజామాబాదు డివిజన్ ఎ.సి.పి , సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు ఎస్.ఐలతో సమీక్ష సమావేశం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కార్యాలయంలో నిజామాబాదు డివిజన్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు విషయాలు చర్చించారు.

వచ్చే ఆరు నెలల లో ప్రతి ఎస్ హెచ్ ఓ లక్ష్యాలు పెట్టుకొని నేరాల నియంత్రణ కోసం ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ నేరాల నియంత్రణ కోసం పూర్తిగా కంట్రోల్ ఉండేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి బందోబస్తును సమర్ధవంతంగా నిర్వహించేటట్లు సిబ్బందికి సంబంధించిన వెల్ఫేర్ మొదలగునవి ఒక ప్రణాళిక ప్రకారంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ నిర్వహించాలని,ప్రాపర్టీ అఫెన్సులలో ఉన్న ట్రెండ్ అర్థం చేసుకొని పాట్రోలింగ్ విధానంలో మార్పుల గురించి క్షుణ్ణంగా చర్చించడం జరిగింది.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రతి ఎస్ హెచ్ ఓ అధికారికి వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ చోట రోడ్డు ప్రమాదాలు జరగకుండా కావలసినటువంటి ఏర్పాట్లు చేసి, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలని తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ల వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించడానికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాట,కోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేయుట,మహిళల భద్రతకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి అన్ని రకాల భద్రతల విషయంలో ఎల్లప్పుడు సహాకారాం అందించాలని తెలియజేశారు.ఇప్పటి వరకు జరిగిన నేరాలలో త్వరితగతిన విచారణపూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపోకుండా ప్రతీ ఒక్కరిని అప్రమత్తం చేయాలని సూచించారు.గేమింగ్ యాప్ల పట్ల ప్రజలు మెసపోకుండా ఎప్పటికప్పుడు వారికీ అవగాహనా కార్యాక్రమాలు నిర్వహించాలని తెలిపారు.మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి మొదలగు చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై ప్రత్యేకమైన " నిఘా " ఏర్పాటు మరియు లాడ్జీలలో ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయడం, పెండింగ్ లో ఉన్నఎన్. బి. డబ్ల్యూస్ల పై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాట గురించి సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులలో చాలా రోజులలో పెండింగ్లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేయాలన్నారు. అవసరం అయితే ఎల్.ఓ.సి లు పెట్టాలన్నారు.సైబర్ మోసాల నియంత్రన కోసం 1930 ఫోన్ నెంబర్ గురించి ప్రజలకు అవగాహణ కల్పించాలి. అన్ని పోలీస్ స్టేషన్ పరిదులలో పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, బీట్ల ఏర్పాటు, రాత్రి సమయా లలో వాహనాల తనిఖీ చేసి దొంగ తనాల నివారణకు కృషి చేయుట, ఎటువంటి చిన్న నేరాలు జరుగకుండా సంబంధిత అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో" నిఘా వ్యవస్థ పటిష్ట పర్చుడము.డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి , ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీఓ

జుక్కల్ : అమృత్ తెలంగాణ: మండలంలోని లొంగన్ గ్రామాన్ని జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ మంగళవారం నాడు సందర్శించారు మరియు గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ పథకంలో మంజూరైన గృహ నిర్మాణాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. ప్రభుత్వం మంజూరు చేసిన లబ్ధిదారులు ప్రతి ఒక్కరు ఇండ్లను నిబంధనలకు లోబడి నిర్మించుకోవాలని, నిర్మించుకున్న వాటికి వేని వెంటనే బిల్లులు చెల్లించబడు తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఉండడానికి ఇంటి నిర్మాణాలు చేసుకోవాలని ఎంపీడీవో గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి అనురాధ, ఇందిరమ్మ పథకంలో మంజూరైన లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.


# తల్లైనా తగ్గేదేలేదు.. ..



కన్నడ బ్యూటీ ప్రణీత అందం..అభినయం చూసి టాలీవుడ్ లో పెద్ద హీరోయిన్ అవుతుందని భావించారంతా. ఆ తరహాలో కొన్ని సినిమాలు చేసింది. స్టార్ హీరోలతో తెరను పంచుకోవడంతో ఆరోజు కాకపోతే తర్వాతైనా పెద్ద స్టార్ కాకుండాపోతుందా? అని ఓ సెక్షన్ ఆడియన్స్ విశ్వసించారు. కానీ అది జరగలేదు. 'బావ' సినిమాతో లాంచ్ అయిన బ్యూటీ అటుపై ఆరేడు సినిమాలు చేసి టాలీవుడ్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. ఎక్కడ నుంచైతే వచ్చిందో మళ్లీ అక్కడికే తిరోగమనం చెందాల్సి వచ్చింది. మధ్యలో బాలీవుడ్..కోలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసింది. కానీ మాతృభాషలో దక్కిన గుర్తింపు ఇంకె భాషలో దక్కలేదు. ఈ క్రమంలో వ్యాపార వేత్త నితిన్ రాజు తో ప్రేమలో పడింది. కొన్నాళ్ల పాటు ప్రేమ అటుపై పెళ్లి సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ బిడ్డకి జన్మనిచ్చింది. ఈ నేపథ్యంలో ప్రణీత సినిమా కెరీర్ ముగిసినట్లే అని అంతా భావించారు. పెళ్లైంది. ..పిల్లకి తల్లైంది ఇక కుటుంబ జీవితానికే అంకితమవుతుందని భావించారు. కానీ అమ్మడు మ్యాకప్ వేసుకోవడం లో వెనుకడుగు వేయలేదు. పెళ్లి చేసుకున్నా సినిమాల్లో కొనసాగింది. భర్తని ఒప్పించి తనకిష్టమైన రంగం వైపు రాణించాలనే కొర్కెను నెరవేర్చుకుంటుంది. మరోవైపు సోషల్ మీడియా వేదికగా సెగలు తగ్గలేదు. ఎప్పటికప్పుడు ఇన్ స్టా వేదికగా హాట్ ఫోటోలతో వెడెక్కిస్తూనే ఉంది. తల్లి అయింది కాబట్టి ఈసారైనా ఆ వేగం తగ్గుతుందని అంతా భావించారు. కానీ తగ్గేదేలే అంటూ దూసు కుపోతుందని తాజా ఫోటో చూస్తే అర్ధమవుతుంది. బీచ్ లో బికినీలో దిగిన ఓ ఫోటో ఒకటిప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. బ్లాక్ కలర్ హాట్ బికినీ లో అలా వాక్ చేసుకుంటో వస్తోన్న వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# తమన్నా ఇదే కరెక్ట్ రూట్ అనుకుంటే మాత్రం..!


సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. రెండు దశాబ్దాల నుంచి కథానాయికగా రాణించడం అన్నది చాలా పెద్ద టాస్క్. సౌత్ లో అలాంటి క్రేజ్ సంపాదించుకున్న అతి తక్కువ భామల్లో మిల్కీ బ్యూటీ తమన్నా కూడా ఉంటుంది. శ్రీ సినిమాతో మొదలైన ఆమె కెరీర్ ఇప్పటికీ తన పాత్రలతో అలరిస్తుంది. సినిమా పట్ల తమన్నాకి ఉన్న ప్యాషన్, అంకిత భావమే ఆమెను ఇక్కడిదాకా తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఒకప్పుడు స్టార్స్ అందరితో కలిసి నటించిన తమన్నా ఇప్పుడు సెలెక్టెడ్ సినిమాలు చేస్తుంది. బాలీవుడ్ లో వెబ్ సీరీస్ లతో కూడా అలరిస్తున్న అమ్మడు సౌత్ లో మాత్రం తన మార్క్ చాటే సినిమాలను ఎంపిక చేసుకుంటుంది. లేటెస్ట్ గా తమన్నా ఓదెల 2 సినిమాలో నటించింది. అశోక్ తేజ డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు సంపత్ నంది అన్నీ తానై నడిపించాడు. ఓదెల కమర్షియల్ ఫ్యాక్టర్స్ ని పక్కన పెడితే తమన్నా చేసిన ఈ అటెంప్ట్ కి ఆడియన్స్ ఇంప్రెస్ అవుతున్నారు. అంతేకాదు తమన్నా ఈ రూట్ లోనే వెళ్తే బెటర్ అని భావిస్తున్నారు. ఓదెల 2 కథ ఇదివరకు చాలా సినిమాల కథలను పోలి ఉందన్న టాక్ ఉన్నా తమన్నా ఇలానే ఫిమేల్ సెంట్రిక్ కథలతో ఆడియన్స్ ని మెస్మరైజ్ చేసే పాత్రలు చేస్తే బాగుంటుందని అనుకుంటున్నారు. తమన్నాలో ఉన్న అసలు నటి ఇలాంటి సినిమాలు చేసినప్పుడు మాత్రమే బయటకు వస్తుంది. ఐతే ఓదెల 2 సినిమా చేస్తున్న టైం లో తమన్నా కూడా ఇక మీదట లేడీ ఓరియెంటెడ్ సినిమాలే అది కూడా కాస్త డిఫరెంట్ గా ఉండేలా ప్లాన్ చేయాలని అనుకున్నదట. ఓదెల 2 అటెంప్ట్ కి తమన్నా వరకు మంచి మార్కులే పడ్డాయి. ఐతే నెక్స్ట్ సినిమాల్లో కథా బలం కూడా బాగుండే సినిమాలు చేస్తే తను పెట్టే ఎఫర్ట్ కి మించిన రిజల్ట్ వచ్చే ఛాన్స్ ఉంటుంది.



ఐతే ఇన్నేళ్ల కెరీర్ లో ఇప్పటికీ తమన్నాని లీడ్ రోల్ లో పెట్టి సినిమాలు చేస్తున్నారు

# స్టార్ హీరో డాటర్.. స్టన్ అయ్యేలా

బాలీవుడ్ సినిమా ప్రపంచంలో ఇటీవల కాలంలో స్టార్ హీరోలకు సంబంధించిన ఫ్యామిలీ మెంబర్స్ సినిమాల్లోకి కాస్త ఎక్కువగానే ఎంట్రీ ఇస్తున్నారు. ముఖ్యంగా స్టార్ డాటర్స్ అయితే నేటితరం గ్లామర్ హీరోయిన్స్ కి ఏ మాత్రం తక్కువ కాకుండా అడుగుపెడుతూ ఉండడం విశేషం. ఇక గత కొంత కాలంగా సైఫ్ అలీ ఖాన్ కూతురు కూడా గ్లామరస్ హీరోయిన్ గా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపును అందుకునే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న ఫోటోలకు కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది. ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేసిన కూడా నిమిషాల్లో వైరల్ అవ్వాల్సిందే. సారా అలీ ఖాన్ ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీ లో చాలా బిజీగా ఉన్న హీరోయిన్స్ లలో ఒకరు. మొదట బద్రీనాథ్ సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ బ్యూటీ ఆ తర్వాత సక్సెస్ ఫెయిల్యూర్స్ తో సంబంధం లేకుండా నేటి తరం యువ హీరోలతో అవకాశాలు అందుకుంటోంది. ఇక అప్పుడప్పుడు బికినీ అందాలతో కూడా షాక్ ఇస్తోంది. సోషల్ మీడియాలో కూడా ఈ బ్యూటీకి ఈ మధ్యకాలంలో ఫ్యాన్ ఫ్లవర్స్ ఒక్కసారిగా పెరిగి పోయారు. ఆమె పోస్ట్ చేస్తున్న ఫోటోలు చూస్తే ఎవరికైనా సరే దిమ్మతిరగాల్సిందే. రీసెంట్ గా మోకాళ్ళ మీద కూర్చుని ఉన్న ఒక ఫోటోలో చాలా స్టైలిష్ గా కనిపించింది. సారా గతంలో ఎప్పుడూ లేని విధంగా దర్శనమివ్వడంతో పాటు



పాటు ఒక అర్థవంతమైన క్యాప్షన్ కూడా ఇచ్చింది. నేను నా మోకాళ్ళమీద లేను.. కానీ ప్రస్తుతం డైమండ్స్ దొరుకుతున్నాయి అంటూ వివరణ ఇచ్చింది.




# జిల్లనిపించిన గురు బ్యూటీ



విక్టరీ వెంకటేష్ నటించిన గురు చిత్రంతో తెలుగు వారికి పరిచయమైంది రితికా సింగ్. పాత్ర స్వభావానికి తగ్గట్టు రితిక మాస్ అప్పీల్ రఫ్ నేచుర్ ఆ మూవీకి పెద్ద ప్లస్ అయ్యాయి. నటిగా మంచి మార్కులే వేసారు క్రిటిక్స్. కానీ ఎందుకనో రితిక తెలుగు సినీపరిశ్రమలో క్లిక్ కాలేదు. ప్రస్తుతానికి తమిళంలోనే అడపాదడపా నటిస్తోంది. ఏడాది కాలంగా ఆశించినంత పెద్ద అవకాశాల్ని అయితే అందుకోలేదు. అయితే ఇతర నాయికలకు ధీటుగా సోషల్ మీడియాలో కొన్ని టీజింగ్ వీడియోలు ఫోటోలను షేర్ చేస్తూ అభిమానుల్ని ఆటపట్టిస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com